

# ఎల్లో సింగం
YELLOW SINGAM


డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 274 | పేజీలు 10 | వేల 4/- | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025




# వన్ నేషన్ విజన్

## జీఎస్టీ 2.0.. ఏపీ అభివృద్ధికి రీసెట్ బటన్: సీఎం



- ఏపీ తొలి రాష్ట్రంగా తీర్మానం
- నిత్యావసరాలకు ధరల ఉపశమనం
- బీమా, ఆరోగ్య రంగాలకు జీరో ట్యాక్స్
- రైతులకు, ఎంఎస్ఎంఈలకు ఊతం
- విస్తృత ప్రచారానికి సబ్ కమిటీ
- వృద్ధికి గ్యారంటీ.. జీఎస్టీ 2.0
- పన్నుల సరళత.. సమర్ధతకు బాట
- అసెంబ్లీ 5 కోట్ల ప్రజల ఆశల ఆలయం
- ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్ కోసమే
- కూటమి ప్రభుత్వ నినాదం: సీఎం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ గ్రోత్
- ప్రధాని మోదీ, నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు: సీఎం
- తొలి రోజు సభలో జీఎస్టీ సంస్కరణలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం

*"దేశాభివృద్ధికి దారితీసే గేమ్ ఛేంజర్‌గా జీఎస్టీ-2.0 సంస్కరణలను తొలి రోజే ఆమోదించిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించింది. పేద, మధ్యతరగతికి ప్రత్యక్ష లాభాలు, వ్యాపారులకు ఉపశమనం, వ్యవసాయ-ఆరోగ్య రంగాలకు ఊతం.. అన్ని వర్గాలకూ ప్రయోజనాలు చేకూరేలా కేంద్రం తీసుకొచ్చిన ఈ సంస్కరణలు దేశాన్ని డబుల్ డిజిట్ వృద్ధి బాటలో నడిపిస్తాయి. పన్ను వ్యవస్థను సరళీకృతం చేస్తూ, వినియోగదారుని కేంద్రబిందువుగా చూసే ఈ విధానం... 'వన్ నేషన్ - వన్ ట్యాక్స్ - వన్ విజన్' నినాదానికి జీవం పోస్తోంది. కేంద్రానికి తోడు రాష్ట్రం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ ఆర్థికాభివృద్ధికి దిక్సూచి అవుతాయని, మంచి నాయకత్వం ఉన్నప్పుడు ఎలా మార్పు సాధ్యమవుతుందో ఆంధ్రప్రదేశ్ తిరిగి నిరూపించింది!"*

– సీఎం చంద్రబాబు నాయుడు



## 27వరకు అసెంబ్లీ సభలు

- రోజూ ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు సభ
- మంత్రుల హాజరు తప్పనిసరి: సీఎం ఆదేశం
- టీడీపీ 18, బీజేపీ 9 అంశాలు చర్చకు నిర్ణయం
- 'సూపర్-6', క్వాంటం వ్యాలీపై కీలక చర్చలు
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టి

## జీఎస్టీ 2.0.. ప్రజల బడ్జెట్‌కు ఊరట

- జీఎస్టీ 2.0కి మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీ
- పేద, మధ్యతరగతికి ప్రత్యక్ష లాభం
- వైద్య బీమా, నిత్యావసరాలపై పన్ను తగ్గింపు
- వ్యాపార రంగానికి ఊపు.. ఎంఎస్ఎంఈలకు వెసులుబాటు
- రైతులకు అగ్రిటెక్‌పై ఊరట.. వ్యవసాయానికి బలం
- నిర్మాణ రంగానికి గుడ్‌న్యూస్.. ఇంటి కల నెరవేర్చే మార్గం
- శాసన సభలో పవన్ కళ్యాణ్ గళం.. ప్రజల తరపున గట్టి మద్దతు

## కరేడులో స్వచ్ఛంద భూసేకరణ

- రాష్ట్రాభివృద్ధికి రైతుల మద్దతు
- ఇప్పటికే 500 ఎకరాల భూములు సేకరణ
- ఎకరాకు రూ.20 లక్షల వరకు నష్టపరిహారం
- భూమి ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తాం
- రాష్ట్రానికి పారిశ్రామిక పురోగతికి ఇది కీలకం
- శాసనమండలిలో మంత్రి అనగాని సత్యప్రసాద్

## పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీల భర్తీకి చర్యలు!

- 63 రకాల పరీక్షలు.. 175 రకాల మందులు ఉచితం!
- 344 పోస్టుల భర్తీకి చర్యలు ప్రారంభం: మంత్రి సత్యకుమార్
- 2024-25లో 73.67 లక్షల మంది రోగులకు సేవలు
- క్యాన్సర్ స్క్రీనింగ్‌కు 4 కోట్ల మందిపై సర్వే
- ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ.. ప్రాథమిక దశలోనే గుర్తింపు లక్ష్యం

# వన్ నేషన్ - వన్ విజన్

## జీఎస్టీ 2.0తో ఏపీ అభివృద్ధికి రీసెట్ బటన్: సీఎం

- ఏపీ తొలి రాష్ట్రంగా తీర్మానం
- నిత్యావసరాలకు ధరల ఉపశమనం
- బీమా, ఆరోగ్య రంగాలకు జీరో ట్యాక్స్
- రైతులకు, ఎంఎస్ఎంఈలకు ఊతం
- విస్తృత ప్రచారానికి సబ్ కమిటీ
- వృద్ధికి గ్యారంటీ.. జీఎస్టీ 2.0
- పన్నుల సరళత.. సమర్థతకు బాట
- అసెంబ్లీ 5 కోట్ల ప్రజల ఆశల ఆలయం
- ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్ కోసమే: కూటమి ప్రభుత్వ నినాదం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ గ్రోత్
- ప్రధాని మోదీ, నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు: సీఎం
- తొలి రోజు సభలో జీఎస్టీ సంస్కరణలపై సీఎం చంద్రబాబు ప్రసంగం



**అమరావతి, సెప్టెంబర్ 18(ఎల్లో సింగం):** ప్రపంచంలో దేశం నెంబర్-1 కావాలి... దేశంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉండాలి.. దీనికి తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణలు ఊతమిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సభలో జీఎస్టీ సంస్కరణలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏయే వస్తువులకు ఎంత మేర ధరలు తగ్గుతాయనే అంశాన్ని ముఖ్యమంత్రి సభలో వివరించారు. జీఎస్టీ-2.0 సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూ, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను అభినందిస్తూ ఏపీ శాసన సభలో ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దేశంలోనే తొలిసారి జీఎస్టీ-2.0 సంస్కరణలను స్వాగతిస్తూ తీర్మానం చేసిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ"గతంలో సీఎస్టీ, వ్యాట్ లాంటి సంక్లిష్టమైన పన్నుల వ్యవస్థ ఉండేది. 17 రకాల పన్నులు, 13 రకాల సెస్సులు, సర్చార్జిలు ఉండేవి. డబ్బు కావాలంటే సర్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వాలు విధించేవి. ఒక ఉత్పత్తికి అనుబంధ ఉత్పత్తులు వచ్చినా పన్నులు వేసే పరిస్థితి ఉండేది. అలాంటి వాటికి చెక్ పెడుతూ జీఎస్టీని 2017లో ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చింది. వాజ్ పేయి హయాంలోనే జీఎస్టీ తీసుకురావాలని ప్రయత్నించినా కుదరలేదు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ మోదీ తొలిసారి ప్రధాని కాగానే జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పుడు 140 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం కలిగేలా జీఎస్టీ విధానాన్ని మరింత సరళతరం చేస్తూ రెండు స్లాబులతోనే కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం వస్తే అభివృద్ధి సంక్షేమం జరుగుతుంది. రెండో తరం జీఎస్టీ అమలు దేశ ఆర్థికాభివృద్ధికి ఇది కీలక మలుపు కాబోతోంది. సంపద సృష్టించ లేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అధికారం లేదు. కేంద్రం తీసుకువచ్చిన ఈ సంస్కరణలతో ముందుగానే దీపావళి, దసరా పండుగల బోనస్ ఇచ్చారు. 99 శాతం మేర వస్తువులన్నీ 5 శాతం పన్ను పరిధిలోకే వచ్చాయి. పేద-మధ్య తరగతి సహా అందరికీ లబ్ధి కలుగుతుంది."అని చంద్రబాబు చెప్పారు.

### వన్ నేషన్-వన్ ట్యాక్స్ విధానంతో ఎంతో అభివృద్ధి

"వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అనే విధానం సక్రమంగా అమలు కావటం వల్ల ప్రయోజనం చేకూరుతోంది. జీఎస్టీ వల్ల పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు పెరిగింది. అలాగే జీఎస్టీ వసూళ్లు రూ. 22 లక్షల కోట్లకు పెరిగాయి. ఇక ప్రస్తుతం కేంద్రం చేపట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణల వల్ల డబుల్ డిజిట్ గ్రోత్ సాధించే దేశంగా భారత్ అవతరిస్తుంది. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. దీని ద్వారా వచ్చిన ప్రయోజనాలను ప్రజలందరికీ చేరువ చేసే బాధ్యత అందరం తీసుకోవాలి. జీఎస్టీ సంస్కరణలతో ప్రాథమికంగా కొద్ది ఇబ్బందులు వచ్చినా... దేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ విధానాన్ని స్వాగతిస్తున్నాం. దీర్ఘకాల సంస్కరణలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు.

### సంస్కరణలతో లబ్ధి చేకూరిదిలా...

"నిత్యావసర వస్తువులు, సబ్బులు, టూత్ పేస్టు, షాంపూలు, నెయ్యి లాంటి వస్తువులన్నీ 5 శాతానికి వచ్చాయి. ఏసీలు, ఫ్రిడ్జ్ ల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి. జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు కూడా జీఎస్టీ సున్నా శాతానికి వెళ్లింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.750 కోట్ల వరకూ ఏపీకి ఆదా అవుతుంది. అగ్రిటెక్ యంత్రాలకు కూడా గణనీయంగా పన్ను తగ్గింది. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఇళ్ల నిర్మాణానికి వినియోగించే వస్తువుల ధరలు కూడా 5 శాతం శ్లాబ్ లోకి వచ్చాయి. నిర్మాణ రంగం పుంజుకుంటుంది. సాధారణ ప్రజలు కూడా వినియో గించుకునేలా ఎలక్ట్రానిక్స్ వస్తువులపై జీఎస్టీ తగ్గింది. అగ్రిటెక్, వ్యవసాయ పరికరాలపై కూడా పన్ను తగ్గింది. తక్కువ వ్యయంతో రైతులు ఉత్పత్తి సాధించగలుగుతారు. ఫార్మా సహా వివిధ రంగాలకు ఊతం ఇచ్చేలా ఈ సంస్కరణలు ఉన్నాయి.

ఎంఎస్ఎంఈలకూ ప్రత్యేకంగా ఈ నిర్ణయం లబ్ధి కలిగిస్తుంది. టాక్స్ రీఫండ్ ల ద్వారా ఆర్థిక ఉపశమనం కలుగుతుంది. లాజిస్టిక్స్ వ్యయం కూడా తగ్గి ధరలు మరింత దిగివచ్చే అవకాశం ఉంటుంది. ఏపీలో వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్ విధానానికి కూడా ఈ సంస్కరణలు ఎంతో ఉపయోగపడతాయి." అని సీఎం వివరించారు.

### ప్రతి ఒక్కరికీ సంస్కరణల ఫలాలు దక్కాలి

"రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఈ జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు దక్కాలి. చిట్టచివరి వ్యక్తికి ఈ అంశాలు తెలియాలి. పేదలు, మధ్యతరగతి సామాన్యులకు లబ్ధి కలిగేలా తీసుకున్న సంస్కరణలు ఇవి. పౌరులందరికీ ఈ జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు దక్కాలి. వినియోగదారులు- వ్యాపారులకూ ఈ సంస్కరణల వల్ల లాభమే. సెప్టెంబరు 22 దసరా నుంచి జీఎస్టీ 2.0 సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. దీనిపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేపడతాం. దసరా నుంచి దీపావళీ వరకు ఈ ప్రచారం నిర్వహిస్తాం. దీని కోసం మంత్రివర్గ ఉప సంఘం వేస్తాం. ఈ సంస్కరణలతో రెండంకెల వృద్ధి రేటు సాధించగల ఏకైక దేశంగా భారత్ నిలుస్తుంది. ఈ సంస్కరణల వల్ల నాలుగింతల మేర వస్తు వినియోగం కూడా పెరుగుతుంది. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటున్నాయి. రూ.2 లక్షల కోట్ల మేర దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఉపశమనం కలుగుతోంది. ఆ మేర వ్యవస్థలో ఆర్థిక లావాదేవీలు కూడా పెరుగుతాయి. సంక్లిష్టమైన పరిస్థితులు ఉండవు. మొత్తంగా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా జీఎస్టీ 2.0 రిఫార్మ్స్ మారుతాయి." అని చంద్రబాబు చెప్పారు.

### మంచి నాయకత్వంతోనే అభివృద్ధి

"2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా... 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ప్రధానిగా మోదీ సరైన నేత సరైన సమయంలో సరైన చోట ఉన్నారు. మంచి నాయకత్వం ఉంటే రాష్ట్రం, దేశం బాగుపడతాయి. పవన్ కల్యాణ్ తో కలిసి మంచి నాయకత్వాన్ని రాష్ట్రానికి అందిస్తున్నాం. దేశాన్ని నెంబర్ 1గా చూడాలన్నది నా ఆకాంక్ష, అందులోనూ తెలుగు జాతిని అగ్రస్థానంలో చూడాలన్నదే నా లక్ష్యం. ఈ ఏడాది 12 శాతం వృద్ధి రేటు సాధించటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గత ఐదేళ్ల విధ్వంసం వల్ల తీవ్రంగా నష్టపోయాం. జీఎస్డీపీలో రూ. 6 లక్షల కోట్ల కోల్పోయాం. తద్వారా రూ.70 వేల కోట్ల వరకూ ఆదాయం కూడా పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇబ్బంది లేకుండా పాలసీలు తీసుకువచ్చి దీర్ఘకాలిక ప్రణాళికలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన చేస్తున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ఆహర ఉత్పత్తుల, నిత్యావసరాల ధరలు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గాయి. మందుల ధరలు తగ్గుతాయి. బీమాకు జీఎస్టీ లేకపోవటం వల్ల యూనివర్సల్ హెల్త్ పాలసీలో ప్రజా ధనం ఆదా అవుతుంది. అగ్రిటెక్, వ్యవసాయ రంగాల్లో జీఎస్టీ తగ్గటం వల్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### కొన్ని పార్టీలకు అర్థం కావు... సహకరించవు

"చరిత్రలో జరిగే మంచి అంశాల్ని కొన్ని రాజకీయ పార్టీలు అర్థం చేసుకోలేవు, సహకరించవు కూడా. ప్రతిపక్ష హోదా అడుగుతున్న పార్టీది అదే పరిస్థితి. ఈ సంస్కరణల్ని స్వాగతించలేని పరిస్థితుల్లో ఆ పార్టీ ఉంది. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల పక్షాన పనిచేయాలి. ప్రజల ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు సహకరించాలి. ప్రజా సమస్యల్ని గుర్తించి భవిష్యత్తులో ప్రజలు ఎలా ఉండాలన్న దానిపై పాలసీలు రూపొందించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలది.

ఈ తరహా సంస్కరణల్ని కనీసం స్వాగతించాలి. లేదా అర్థం చేసుకోవడానికైనా ప్రయత్నించాలి. ఈ రెండూ కొందరు చేయలేకపోవటం బాధాకరం. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు ఎక్కువ సమయం అసెంబ్లీలో గడపాలి. మంత్రులు, అధికారులు బాధ్యతగా శాసనసభలో ఉండాలి. అసెంబ్లీ 175 మంది ఎమ్మెల్యేల కోసం మాత్రమే కాదు... 5 కోట్ల మంది ప్రజల కోసం. వారి భవిష్యత్ కోసం అసెంబ్లీ ఏర్పాటైంది. అసెంబ్లీ అనే దేవాలయంలో ప్రజాహితం కోసం చేసే నిర్ణయాలు జరుగుతాయి. ప్రజల జీవితాల్లో మార్పుల కోసం మనం అంతా కూర్చుని చర్చించాలి. దేశాన్ని, భవిష్యత్ తరాన్ని ముందుకు నడిపించగలిగిన సంస్కరణ ఇది." అని చంద్రబాబు అన్నారు.

### ప్రజలకు మేలు జరుగుతుందనేదే సీఎం ఆలోచన: పయ్యావుల

ఇక అసెంబ్లీలో మరో తీర్మానాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందిస్తూ ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. జీఎస్టీ రెండో తరం సంస్కరణలకు మద్దతు తెలిపిన ముఖ్యమంత్రిని సభ అభినందించింది. జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ఆదాయం కొంత మేర తగ్గుతున్నా... విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబే తొలిసారిగా ఈ సంస్కరణలను ఆమోదించారని పయ్యావుల తెలిపారు. రాష్ట్రానికి ఆదాయం తగ్గినా, ప్రజలకు లబ్ధి చేకూరుతుందనేదే ముఖ్యమంత్రి ఆలోచన అని చెప్పారు. రూ. 8 వేల కోట్లు నష్టం వస్తుందని ఆర్థిక శాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్తే... ప్రజలకు రూ. 8 వేలు కోట్ల లబ్ధి చేకూరుతుంది కదా అని సీఎం అన్నారని పయ్యావుల గుర్తు చేసుకున్నారు. ప్రజల సంక్షేమాన్ని, ఆర్థిక సుస్థిరతను దృష్టిలో పెట్టుకుని సంస్కరణలను సీఎం మద్దతు తెలిపారన్నారు. జీఎస్టీ సంస్కరణలకు చంద్రబాబు మద్దతిచ్చారని తెలియగానే... జీఎస్టీ సంస్కరణలపై అందరిలోనూ ఓ పాజిటివ్ ధృక్కోణం ఏర్పడిందని పయ్యావుల వివరించారు.

# జీఎస్టీ 2.0.. ప్రజల బడ్జెట్‌కు ఊరట



**- జీఎస్టీ 2.0కి మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీ**
**- పేద, మధ్యతరగతికి ప్రత్యక్ష లాభం**
**- వైద్య బీమా, నిత్యావసరాలపై పన్ను తగ్గింపు**
**- వ్యాపార రంగానికి ఊపు.. ఎంఎస్ఎంఈలకు వెసులుబాటు**
**- రైతులకు అగ్రిటెక్‌పై ఊరట.. వ్యవసాయానికి బలం**
**- నిర్మాణ రంగానికి గుడ్‌న్యూస్.. ఇంటి కల నెరవేర్చే మార్గం**
**- శాసన సభలో పవన్ కళ్యాణ్ గళం.. ప్రజల తరపున గట్టి మద్దతు**

**అమరావతి, సెప్టెంబర్ 18(ఎల్లో సింగం):** ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా భారత దేశం మరో గొప్ప దశలోకి ప్రవేశించనుంది. జీఎస్టీ సంస్కరణల ద్వారా పేదలు, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుంది. దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. తద్వారా మార్కెట్లో డిమాండ్ పెరిగి కొత్త పరిశ్రమల రాకకు, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగడానికి దోహదం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ సమష్టి నిర్ణయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22 నుంచి అమలు చేయబోతున్న జీఎస్టీ 2.0 సంస్కరణలపై శాసన సభలో జరిగిన చర్చలో పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దేశంలో ప్రతి పౌరునికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో లబ్ధి చేకూర్చే నిర్ణయం ఇది. జీఎస్టీ పన్నుల విధానంలో చోటు చేసుకున్న అతి పెద్ద సంస్కరణలో రాష్ట్ర ప్రతినిధిగా భాగస్వామి కావడం సంతోషంగా ఉంది. మోదీ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ఎర్రకోట నుంచి చేసిన చారిత్రాత్మక ప్రకటన దేశ ప్రగతికి బాటలు వేస్తుంది. ఈ సంస్కరణలను ముందుండి నడిపిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కృషి అభినందనీయం. జీఎస్టీ మండలి 56వ సమావేశంలో వాటిని ఆమోదించింది. రాష్ట్ర ఆదాయాలకు నష్టం కలుగుతున్నా.. సామాన్యుల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విధానాలను బలంగా సమర్ధించారు. ఆర్థిక ఆటుపోట్లను చూస్తూ కూడా సంస్కరణలు వల్ల ఆదాయం తగ్గిపోయే అవకాశం ఉన్నా.. జీఎస్టీ సంస్కరణలకు ముందుండి మద్దతు తెలిపినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. ఈ చారిత్రక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కావడం గమనార్హం. జీఎస్టీ పన్నుల విధానాన్ని సులభతరం చేయడం ద్వారా సాధారణ ప్రజలకు ప్రత్యక్ష లాభాన్ని పెంచి, వ్యాపారులపై పన్నుల భారాన్ని తగ్గించి, పన్నుల విధానంలో పారదర్శకత తీసుకురానుంది. ఈ చారిత్రాత్మక సంస్కరణ పన్నుల విధానాన్ని సులభతరం చేసి వ్యాపార, పరిశ్రమల అభివృద్ధికి సహకరిస్తుంది.

**ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు లాభదాయకమైన సంస్కరణ**

ప్రజల పొదుపుని పెంచడం ద్వారా కొనుగోలు శక్తిని పెంచేందుకు, కొత్త పెట్టుబడులు ఆకర్షించి దేశాన్ని స్థిరమైన వృద్ధి మార్గంలో నిలపడానికి ఇది దోహదపడుతుంది. జీఎస్టీ రేట్ల సరళీకరణ ద్వారా ప్రజలు అత్యధికంగా ఉపయోగించే వస్తువుల సేవలకు డిమాండ్ పెంచి, ఉప్పత్తులను విస్తరించి కొత్త పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. తద్వారా ఆర్థిక వృద్ధికి దారి తీస్తుంది. ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు చాలా లాభదాయకమైన సంస్కరణ.

**వ్యవసాయ ఉత్పాదకత పెరిగి గ్రామీణ ప్రజల ఆదాయం పెరుగుతుంది**

రైతుల కోసం ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు పరికరాలు, ఇన్ పుట్స్ పై పన్నులు తగ్గించడం సాగు వ్యవసాయ వ్యయాన్ని తగ్గించి ఉత్పాదకత పెంచుతాయి. తద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల ఆదాయం పెంచుతాయి. ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ వృద్ధి బలపడతుంది. తక్కువ ఆదాయ కుటుంబాల కోసం పాలు, పెరుగు, పన్నీర్ లాంటి నిత్యవసరాలపై పన్ను తగ్గించడం ద్వారా 5 శాతం నుంచి 0 శాతానికి తగ్గించడం ద్వారా రోజు వారి వ్యయాన్ని తగ్గించినట్టు అవుతుంది. నెయ్యి, వెన్న, వంట పాత్రలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతంకి తగ్గించడం ద్వారా కుటుంబ బడ్జెట్ కి చాలా ఉపశమనం కలిగిస్తుంది. సబ్బులు, షాంపూలు, పేస్టులు వంటి వ్యక్తిగత సంరక్షణ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ద్వారా వాటి ధరల గణనీయంగా తగ్గుతాయి. తద్వారా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత మెరుగవుతుంది. మధ్య తరగతి కోసం కార్లు, ఫ్రిజ్‌లు, టీవీలు, ఎయిర్ కండీషన్లపై 18 శాతానికి తగ్గించడం ద్వారా వాటి ధరలు అందుబాటులోకి వచ్చి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. గృహ నిర్మాణానికి అవసరం అయిన సిమెంటు మీద పన్ను 18 శాతానికి తగ్గించడం నిర్మాణ వ్యయం తగ్గి సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది.

**ఆరోగ్య రంగానికి ఊతం ఇస్తుంది**

ఆరోగ్య రంగంలో ఔషధాలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికీ, అత్యవసర మందులపై పన్ను 5 శాతం నుంచి 0కి తగ్గించడం ద్వారా రోగులకి కీలక ఉపశమనం కలిగి అందరికీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. తద్వారా ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. జీవిత ఆరోగ్య బీమాపై పన్ను 0 శాతానికి తగ్గించడం ద్వారా మరిన్ని కుటుంబాలు బీమా పొంది వారి జీవన పరిస్థితులు మెరుగుపడతాయి. ఎంఎస్ఎంఈలకు వ్యాపార ఉత్పత్తులు, మధ్యవర్తిత్వ సేవలపై పన్ను సరళీకరణ ద్వారా ఖర్చులు తగ్గించి పోటీ వాతావరణం పెరుగుతుంది. విద్యా రంగానికి సంబంధించిన వస్తువులపై పన్ను తగ్గింపు విద్యను మరింత అందుబాటులోకి తీసుకువస్తాయి. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా ప్రజల చేతిలో ఉండే సంపద పెరిగుతుంది. తద్వారా వస్తువుల వినియోగం మరింత పెరిగి నూతన పెట్టుబడుల సేకరణకు ఉపయోగపడుతుంది. వాణిజ్య పరిశ్రమలకు సంబంధించి జీఎస్టీ సంస్కరణల అమలుకి సహకరించిన అన్ని వాణిజ్య సంఘాలు, పారిశ్రామిక సంఘాలకు ఆంధ్రప్రదేశ్ శాసన సభ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ప్రజలకు లబ్ధి చేకూరేలా చేసిన ఈ భాగస్వామ్యం సమగ్ర వృద్ధి సాధనలో కీలకం.

**శ్లాబులపై ప్రజలకు అవగాహన కల్పిద్దాం**

జీఎస్టీ సంస్కరణల లాభాలు ప్రతి కుటుంబానికి చేరే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు ప్రజలందరికీ తెలియజేసే కార్యక్రమం చేపట్టాలి. గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు ప్రజలను నేరుగా కలిసి వారికి ఎలా లబ్ధి చేకూరుతుందో చెప్పాలి. ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి కుటుంబం జీఎస్టీ సంస్కరణల గురించి తెలుసుకుని లాభాలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చారిత్రాత్మక మార్గదర్శక సంస్కరణలను ఆహ్వానిస్తూ ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం వాటి విజయవంతమైన అమలుకు సహకరిస్తుంది" అన్నారు.

# కరేడులో స్వచ్ఛంద భూసేకరణ

**- రాష్ట్రాభివృద్ధికి రైతుల మద్దతు**



**- ఇప్పటికే 500 ఎకరాల భూములు సేకరణ**
**- ఎకరాకు రూ.20 లక్షల వరకు నష్టపరిహారం**
**- భూమి ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తాం**
**- రాష్టానికి పారిశ్రామిక పురోగతికి ఇది కీలకం**
**- శాసనమండలిలో మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి, సెప్టెంబర్ 18(ఎల్లో సింగం):** అమరావతి: ఇండోసోల్ కంపెనీ ఏర్పాటుచేయబోయే పారిశ్రామిక హబ్ కోసం నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడులో భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనమండలిలో గురువారం కరేడు భూముల సేకరణపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఇప్పటికే 500 ఎకరాలు ఇచ్చేందుకు రైతులు లిఖిత పూర్వకంగా అనుమతి నిచ్చారని, 300 ఎకరాలకు నష్టపరిహారం కూడా చెల్లించామని చెప్పారు. రామయపట్నం పోర్టుకు అనుసంధానంగా కరేడులో ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక హబ్ కోసం 8,200 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రారంభంలో రైతులు కొంతమేరకు భూసేకరణపై అనుమనాలు వ్యక్తం చేసినప్పటికీ, కలెక్టర్, భూసేకరణ అధికారులు వెళ్లి రైతులతో చర్చించి వారి అనుమానాలు తీర్చారని చెప్పారు. ఆ గ్రామంలో ఎకరం ఐదు లక్షల రూపాయలు ఉండగా భూసేకరణ చట్టం ప్రకారం రెండున్నర రెట్లు అదనంగా 12.5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అయితే తమవి సారవంతమైన భూములని, రెండు పంటలు పండుతాయని, నష్టపరిహారం పెంచాలని రైతులు కోరడంతో ఎకరాకు 20 లక్షల రూపాయాల వరకు నిర్ణయించామని చెప్పారు. దీంతో రైతులు సమ్మతించి భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. భూ సేకరణ కారణంగా ఉపాధి కోల్పోయే కుటుంబాలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వానిదే బాధ్యతని చెప్పారు. పారిశ్రామిక హబ్ ఏర్పాటు ద్వారా వచ్చే ఉద్యోగ అవకాశాల్లో స్థానికులకే మొదటి అవకాశాలు ఇస్తామని చెప్పారు. పరిశ్రమలు స్థాపిస్తేనే ఉద్యోగాలు వస్తాయని, అప్పుడే సంపద పెరుగుతుందని చెప్పారు. నిజమైన పారిశ్రామికాభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

కియా పరిశ్రమ రాబట్టే ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో పరుగులు తీసిందన్నారు. వాన్ పిక్ ప్రాజెక్ట్ వచ్చి ఉంటే తమ బాపట్ల జిల్లా రూపురేఖలే మారిపోయి ఉండేవన్నారు. కానీ రేపటి రోజున కరేడు ప్రాంతం కచ్చితంగా ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీల భర్తీకి చర్యలు!

**- 63 రకాల పరీక్షలు.. 175 రకాల మందులు ఉచితం!**
**- 344 పోస్టుల భర్తీకి చర్యలు ప్రారంభం: మంత్రి సత్యకుమార్**
**- 2024-25లో 73.67 లక్షల మంది రోగులకు సేవలు**
**- క్యాన్సర్ స్క్రీనింగ్‌కు 4 కోట్ల మందిపై సర్వే**
**- ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ.. ప్రాథమిక దశలోనే గుర్తింపు లక్ష్యం**
**- శాసనమండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి, సెప్టెంబర్ 18(ఎల్లో సింగం):** రాష్ట్రంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న.. పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శాసన మండలిలో గురువారం ప్రశ్నోత్తరాల సందర్భంగా సీనియర్ సభ్యులు సోము వీర్రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'రాష్ట్రంలో ఉన్న 560 పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 3,920కు గాను 344 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీల భర్తీకి కూడా చర్యలు చేబట్టాం. అన్ని రకాల ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీకి అవసరాలకు తగ్గట్లు నియామకాల నోటిఫికేషన్లు ఇస్తున్నాం. 2023-24లో పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా 69.54 లక్షల మంది రోగులు సేవలు పొందారు. 2024-25లో ఈ సంఖ్య 73.67 లక్షలకు పెరిగింది. మురికివాడలు, బాగా వెనుకబడిన ప్రాంతాల్లో ఈ ఆరోగ్య కేంద్రాలు నడుస్తున్నందున్న స్థానిక పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. వీటిల్లో 63 రకాల ల్యాబ్ పరీక్షలు, 175 రకాల మందులను ఉచితంగా రోగులకు అందచేస్తున్నాం. 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఈ కేంద్రాల నిర్వహణ కోసం రూ.10,341.81 కోట్లను జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఖర్చుపెట్టాం' అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

"గత 2022-23లో 73వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదైతే.. దురదృష్టవశాత్తు 42వేల మంది ప్రాణాలు విడిచారు. ఈ పరిస్థితుల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను లక్షణాల ఆధారంగా ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సేవలు వినియోగించుకుంటున్నాం. 4.10 కోట్ల మందికి క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు స్క్రీనింగ్ చేయబోతున్నాం. ఈ స్క్రీనింగ్ ఎలా చేయాలన్న దానిపై వైద్యులు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు జరుగతున్నాయి.

# 27వరకు అసెంబ్లీ సభలు

**- రోజూ ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు సభ**
**- మంత్రుల హాజరు తప్పనిసరి: సీఎం ఆదేశం**
**- టీడీపీ 18, బీజేపీ 9 అంశాలు చర్చకు నిర్ణయం**
**- 'సూపర్-6', క్వాంటం వ్యాలీపై కీలక చర్చలు**
**- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టి**

**అమరావతి, సెప్టెంబర్ 18(ఎల్లో సింగం):** *ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 27వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అసెంబ్లీ సమావేశాలను 10 రోజుల పాటు నిర్వహించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన గురువారం జరిగిన బీఏసీ సమావేశంలో ఆ సమయాన్ని 8 రోజులకు కుదిర్చారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ కొనసాగనుంది. సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలుగా టీడీపీ 18 అంశాలను, బీజేపీ 9 అంశాలను ప్రతిపాదించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరగేలా మంత్రులు పూర్తిగా హాజరుకావాలని ఆదేశించారు. అంతేకాక, ప్రశ్నోత్తరాల వేళ, శూన్య గంటలో మంత్రుల హాజరును తప్పనిసరి చేస్తూ సీఎం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ వర్షాకాల సమావేశాల్లో ముఖ్యంగా జలవనరులు, శాంతి భద్రతలు, వైద్య ఆరోగ్య రంగం, పరిశ్రమలు, 'సూపర్-6' ప్రాజెక్టులు, క్వాంటం వ్యాలీ, లాజిస్టిక్స్, స్వర్ణాంధ్ర దిశగా అభివృద్ధి, అలాగే రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల సమతుల్య అభివృద్ధిపై విశేష చర్చ జరగనుంది.*

# అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ ఈవో తనిఖీలు

- గత సంవత్సరం నుండి అన్నప్రసాదం రుచి పట్ల భక్తుల సంతోషం
- భక్తుల అపూర్వ స్పందనతో బాగా పెరిగిన ట్రస్టు నిధులు
- భక్తుల అభిప్రాయ సేకరణతో మరింత నాణ్యంగా సేవలు
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్





తిరుమల,(ఎల్లో సింగం)

టీటీడీ అన్నప్రసాదం నాణ్యత, రుచుల పట్ల ప్రపంచవ్యాప్తంగా భక్తుల నుంచి వస్తున్న అపూర్వ స్పందన కారణంగా 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో ట్రస్టు కార్పస్ నిధులు చాలా బాగా పెరిగాయని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింగాల్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద8 కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి దర్శన సమయాలు, టోకెన్ విధానం, క్యూ లైన్ సౌకర్యాలు, అన్నప్రసాదం రుచి, తిరుమలలో వివిధ పాయింట్ల వద్ద అన్న ప్రసాదాల పంపిణీ తదితర అంశాలపై సమాచారం సేకరించారు.వంటశాల, స్టోర్ రూమ్, జీడిపప్పు బాక్స్‌లను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అన్న ప్రసాద కేంద్ర సిబ్బంది, శ్రీవారి సేవకులతో కూడా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం 1985లో ప్రారంభమై, 1994లో అన్నప్రసాదం ట్రస్టుగా ఏర్పడిందని చెప్పారు. 2020 వరకు ఈ కార్యక్రమం నడవడానికి టీటీడీ గ్రాంట్ ఇస్తూ వచ్చిందని, ఆ తర్వాత స్వయం సమృద్ధిని సాధించిందని తెలిపారు.ప్రతి ఏటా విరాళాలు పెరుగుతున్నాయని, కార్పస్ నిధులు, వాటి వడ్డీలు గణనీయంగా పెరిగాయని చెప్పారు. 2023-24లో కార్పస్ రూ.1854 కోట్లు, 2024-25లో రూ.2127 కోట్లు, 2025 ఆగస్టు వరకు రూ.2263 కోట్లకు చేరిందని వివరించారు.వడ్డీలు రూపంలో 2024లో రూ.221 కోట్లు, 2025లో రూ.270 కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం వార్షిక వ్యయం రూ.150 కోట్లు ఉందని తెలిపారు. రూ.కోటి విరాళదారులు కూడా పెరిగారని, 2023%-%24లో 14 మంది ఉంటే, 2024-25లో 25 మంది, ఈ సంవత్సరం ఐదు నెలల్లోనే 14 మంది రూ.కోటి పైగా విరాళం అందజేశారని చెప్పారు.గత నాలుగు దశాబ్దాలుగా టీటీడీ భక్తులకు అందిస్తున్న విశ్వసనీయ సేవలతో భక్తులు విశేషంగా విరాళాలు అందజేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం తాము వార్షిక బ్రహ్మోత్సవాలపై దృష్టి సారించామని, భక్తుల అభిప్రాయాలు, ఈ-మెయిల్, డయల్ యువర్ ఈవో, వాట్సాప్, సర్వే, %×ఐ=ూ% ద్వారా వచ్చే సూచనలు వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి కీలకంగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ బోర్డు, సిబ్బందంతా సహకరిస్తున్నారని ఈవో తెలిపారు.ఈ తనిఖీల్లో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దేశ, విదేశాల్లోని విద్యావకాశాలు

## తెలియజేసేందుకు ఎడ్యుకేషనల్ పెవిలియన్

- గొల్లపూడి ఎక్స్-పోలో ఎడ్యుకేషనల్ పెవిలియన్
- దేశ, విదేశాలకు చెందిన యూనివర్శిటీలు స్టాల్స్ ఏర్పాటు
- ముఖ్యఅతిథిగా రానున్న యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్
- సెప్టెంబర్ 22 నుంచి నవంబర్ 16 వరకు గొల్లపూడి ఎక్స్ పో లో ఈ ఎడ్యుకేషన్ పెవిలియన్
- మీడియా సమావేశంలో విజయవాడ ఉత్సవ్ సభ్యులు అనిల్ సుంక వెల్లడి




విజయవాడ, (ఎల్లో సింగం)

దేశ, విదేశాల్లోని విద్యావకాశాలు, ఏ యూనివర్శిటీ ఏ కోర్సులు అందిస్తుందనే సమాచారం ప్రతి విద్యార్థి లభించాలనే ఉద్దేశ్యంతో విజయవాడ ఉత్సవ్ లో భాగంగా నిర్వహించే గొల్లపూడి ఎక్స్ పో లో ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ ఉత్సవ్ సభ్యులు అనిల్ సుంకర తెలిపారు. ఈ ఎడ్యుకేషన్ పెవిలియన్ లో ప్రతి రోజు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఒక ఈవెంట్ జరుగుతుందన్నారు.గొల్లపూడి ఎక్స్ పో లో ఏర్పాటు చేసే ఎడ్యుకేషన్ పెవిలియన్ వివరాలు తెలిపేందుకు విజయవాడ ఉత్సవ్ సభ్యులు అనిల్ సుంకర గురునానక్ కాలనీలో విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు, ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు అరసవిల్లి అరవింద్ తరుపున ఎక్సెల్లా డైరెక్టర్ గొల్లా శేఖర్, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు ఎ.వో ఎస్.కె.పి.వి.వి హైస్కూల్ కమిటీ డాక్టర్ వి.నారాయణ రావు, కె.బి.ఎన్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడారు.విజయవాడ ఉత్సవ్ సభ్యులు అనిల్ సుంకర మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఎడ్యుకేషన్ కి సంబంధించి ఎలాంటి అవకాశాలు వున్నాయో విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో ఎడ్యుకేషనల్ పెవిలియన్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఎడ్యుకేషన్ పెవిలియన్ కి ముఖ్యఅతిథిగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ముఖ్య అతిథిగా వస్తారని తెలిపారు.ఆయన అలాగే యూకే లో విద్యావకాశాలు, రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యావకాశాల గురించి తెలియజేస్తారన్నారు.విద్యార్థుల ఎడ్యుకేషన్ , కెరియర్ కి సంబంధించి ఇక్కడ ఎలాంటి అవకాశాలు వున్నాయి%ొ%భవిష్యత్తులో ఎలాంటి అవకాశాలు వస్తాయి. వాటిని ఎక్కడ నేర్చుకోవచ్చు. ఇలాంటి విషయాల గురించి సమగ్ర సమాచారం ఎడ్యుకేషన్ పెవిలియన్ లో విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు లభిస్తుందన్నారు. ఈ ఎడ్యుకేషన్ పెవిలియన్ లో కళాశాలలు స్వచ్ఛంధంగా పాల్గొంటున్నాయన్నారు.
తనొక ప్రొడ్యూసర్ గా మాట్లాడటం లేదని, విజయవాడ పౌరుడిగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. గత పన్నెండేళ్లుగా విజయవాడలో ఎగ్జిబిషన్ నిర్వహించలేదని, . దసరా ఉత్సవాలకు మరింత శోభ తెచ్చే విధంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. నగర ప్రజలతో పాటు, దేశ విదేశాలు నుంచి వచ్చే భక్తులు.,పర్యాటకులు, యాత్రికులు పాల్గొనే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఈ విజయవాడ ఉత్సవ్ లో భాగంగా నిర్వహించే గొల్లపూడి ఎక్స్ పో ఎడ్యుకేషనల్ పెవిలియన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. . ఈ పెవిలియన్ ఇంటర్, ఇంజనీరింగ్ విద్యార్థులకు కావాల్సిన సమాచారం, దేశ, విదేశాల్లో వున్న విద్యావకాశాలు, విదేశాలు వెళ్లటానికి ఏ విధమైన అవకాశాలు వుంటాయో తెలిసే విధంగా స్టాల్స్ వుంటాయన్నారు. అలాగే ప్రతిరోజు విద్యార్థులకు పలు కాంపిటేషన్స్ నిర్వహించి బహుమతులు ప్రదానం చేయటం జరుగుతుందన్నారు. విద్యార్థుల నాలెడ్జ్ పెంచుకునే విధంగా పెవిలియన్ వుంటుందన్నారు. విద్యార్థుల వారి భవిష్యత్తుకి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే అంశంపై విజయవాడ ఉత్సవ్ లో నిర్వహించే ఎడ్యుకేషన్ పెవిలియన్ చాలా దోహదపడుతుందన్నారు.ఎక్సెల్లా డైరెక్టర్ గొల్లా శేఖర్ మాట్లాడుతూ అమెరికా, యూ,కే దేశాలకు చెందిన యూనివర్శిటీలు ఇక్కడ స్టాల్స్ పెట్టుకుంటున్నాయన్నారు.. ప్రతి విద్యార్థి దేశ, విదేశాల్లో వున్న విద్యావకాశాల సమచారం అందాలనే ఉద్దేశ్యంతో ఎడ్యుకేషనల్ పెవిలియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఏ యూనివర్శిటీ లో పిల్లల్ని చదివిస్తే ఎలా వుంటుంది. ఎంత ఖర్చు అవుతుందనే విషయాలు సులువుగా తెలుసుకోవచ్చు అన్నారు. బిజినెస్ చేసే వాళ్లకి బిజినెస్ ప్రోగ్రామ్ లో కొత్త టెక్నాలజీ, సాఫ్ట్వేర్ రంగంలో డిఫరెంట్ టెక్నాలజీస్ వచ్చాయన్నారు. ఆర్టిషియల్ ఇంటిలెన్స్, డేటా సైన్స్ పై మరింత అవగాహన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో విజయవాడ ఉత్సవ్ లో భాగంగా గొల్లపూడి ఎక్స్ పో లో ఎడ్యుకేషనల్ పెవిలియన్‌నిర్వహించటంజరుగుతుందన్నారు.. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన యూనివర్శిటీ వాళ్లు రిజిస్ట్రర్ చేయించుకోపోతే 70931 29494 కాల్ చేసి రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు. ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు ఎ.వో ఎస్.కె.పి.వి.వి హైస్కూల్ కమిటీ డాక్టర్ వి.నారాయణ రావు మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ పెవిలియన్ లో స్టాల్ పెట్టుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి కానీ, విజయవాడ నుంచి కానీ మెడికల్ కాలేజలు,ఇంజనీరింగ్ కాలేజీ, యూనివర్శిటీలు,జనరల్ ఎడ్యుకేషన్ లో టాప్ కాలేజీలు స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు ప్రతిభకు పదును పెట్టే విధంగా పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా చుట్టు పక్కల దాదాపు వంద నుంచి 150 ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయని, వారందరికీ ఇన్విటేషన్స్ పంపిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు జరిగే కార్యక్రమలు విద్యార్థులు, కాలేజీ యాజమాన్యులకి తెలిసే విధంగా ఒక కామన్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
ప్రిన్సిపాల్ , కల్చరల్ వింగ్, డిబెట్, క్విజ్ సంబంధించిన ఇన్చార్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయాలని, అలాగే విజయవాడ ఉత్సవ్ తో పాటు ఎడ్యుకేషన్ పెవిలియన్ కూడా విజయవంతం చేయాలని కోరారు.

# పార్టీ బలపర్చడమే లక్ష్యం

## రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం ఎల్లో సింగం ప్రతినిధి:
పాలకొండ నియోజకవర్గంలోని పాలకొండ మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్‌బి కిడారి శ్రావణ్ కుమార్ గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలపర్చడంలో శ్రమించిన, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి స్థాయిలోనూపార్టీ బలపర్చడంలో శ్రమించిన, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి





స్థాయిలోనూ కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. అలాగే మండల కమిటీలు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీకి పంపించాల్సిందిగా కోరారు. సమావేశంలో నియోజక వర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా DCCB చైర్మన్ సూర్యనారాయణ నియోజకవర్గ నాయకులు కర్ణనే అప్పలనాయుడు, మండల అధ్యక్షులు రవినాయుడు టౌన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి గ్లోబల్ విస్తరణ ప్రాజెక్టులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం

### ముంబయిలో ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి తో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ భేటీ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గురువారం ముంబయి లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీజీఎం శైలేష్ ఉన్నితన్ లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. "సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించబోతోంది. ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించింది. దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతోంది. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించింది. అలాగే పంప్డ్



స్టోరేజీ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది" అని సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణి తో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు.ఎస్బీఐతో దశాబ్దాల బంధం సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75% కార్మికులకు ఎస్బీఐలో నే ఖాతాలు ఉన్నాయి. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్బీఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

# మండలంలో యూరియా కు ఎటువంటి కొరత లేదు

### యూరియా కంపెనీని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఎమ్మార్వో పైడ్రాజు



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో రైతులకు కావలసిన యూరియా పంపిణీ సక్రమంగా జరుగుతోందని మండల వ్యవసాయ శాఖ అధికారిని బానులత తెలిపారు ప్రతి గ్రామంలో ఉన్న రైతుకు యూరియా అంతే విధంగా కృషి చేస్తున్నామని ఏ రైతు చిందించాల్సిన పనిలేదని నిన్న మొన్నటి వరకు అందుబాటులో ఉన్న యూరియాను కొనేందుకు రైతులు కరువయ్యారని గత కొంతకాలంగా వరుసగా కురుస్తున్న వర్షాల వలన ఒక్కసారిగా వరి నాట్లు ఊపందుకున్నందున రైతులకు యూరియా కొద్దిపాటి ఆలస్యం అవుతుందే తప్ప అనుకున్న ప్రకారం గా ప్రతి ఆర్ బి కే లో రైతులకు యూరియా అందిస్తున్నామని అన్నారు మండల రెవెన్యూ అధికారి పైడ్రాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీ పరిశీలిస్తున్నామని ప్రతి ఒక్క రైతుకు యూరియా అందే విధంగా చూస్తున్నామని దీనికి రైతుల నుండి సహాయ సహకారాలు కూడా అందుతున్నాయని మండలంలో ఎక్కడ యూరియా కొరత లేదని ప్రతి ఒక్కరికి యూరియాదే విధంగా చూస్తామని తెలిపారు

# బొగ్గు పెన్షనర్లకు సెప్టెంబర్ పెన్షన్ ముందస్తుగా చెల్లించాలి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
దేశంలో దేవి నవరాత్రుల పండుగ,తెలంగాణలో బతుకమ్మ పండుగలుఘనంగాజరుపుకోవడం ఒక సంప్రదాయం. ఈ పండుగ సెలవులు 28 సెప్టెంబర్ 2025 నుంచి 2 అక్టోబర్ 2025 వరకు ఉన్నాయి. ఇందులో దుర్గా పూజ బ్యాంకులు 4వ శనివారం, ఆదివారం,గాంధీ జయంతి రోజులలో వరసగా ఎనిమిది రోజుల బ్యాంకులకు సెలవులుగా నిర్ణయించారు. 3 అక్టోబర్,4 అక్టోబర్ తేదీలలో మాత్రమే బ్యాంకులు తెరచి ఉంటాయి. ఈ సెలవుల దృష్ట్యా



పెన్షనర్లు పండుగ రోజులలో వారి అవసరాలు తీర్చుకోవడానికి, పండుగ సంబరాలు జరుపుకుంటారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారుల సౌలభ్యం ప్రకారం సెలవులకన్నా ముందే బ్యాంకులలో పెన్షన్ జమ చేయడం వలన ఐదు లక్షల బొగ్గు పెన్షన్దారుల కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించాలని కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపిన ఆళవందార్ వేణు మాధవ్ ఉప ప్రధాన కార్యదర్శి ,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.

# దసరా వేడుకలకు శరవేగంగా పారిశుధ్యం



విజయవాడ, ఎల్లో సింగం
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు మేరకు దసరా శరన్నవరాత్రులు వేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని, పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించగా, గురువారం సాయంత్రం కృష్ణవేణి ఘాట్ వద్ద పారిశుధ్యం పనులను చేపట్టారు పారిశుద్ధ్య సిబ్బంది.

# తిరుమల బ్రహ్మోత్సవాలపై సమావేశం

- శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసాం.
- 4 వేల మంది పోలీసులతో బ్రహ్మోత్సవాలకు భద్రత.
- 4 వేల సిసి కెమరాలతో నిరంతరం నిఘా.
- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ.
- ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్స వాల నిర్వహణకు పోలీసు శాఖ కృషి చేస్తుంది.
- గరుడ సేవ రద్దీని దృష్టిలోఉంచుకొని పగడ్బందీగా ఏర్పాట్లు.
- తిరుమలతో పాటు తిరుపతిలో పార్కింగ్ స్థలాలు పెంపు.
- తిరుపతిలో ఐదు ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసాం.
- ఆ పార్కింగ్ స్థలాల నుండి ఆర్టీసీ ద్వారా తిరుమలకు భక్తులకు రవాణా సౌకర్యం.
- తిరుపతి జిల్లా ఎస్పి శ్రీ ఏల్ సుబ్బారాయుడు ఐపీస్

తిరుమల సెప్టెంబర్ 18(ఎల్లో సింగం)

తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ టీటీడీ %జఎడూా% మురలీకృష్ణ ఐపీస్ మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భక్తుల భద్రత, సౌకర్యం కోసం సమగ్ర ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్లలో క్రమశిక్షణ, అత్యవసర వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశు ద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయబడుతుందని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పరిస్థితిని గమనిస్తామని ఎస్పీ వివరించారు.భక్తులు అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయబడుతుందని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పరిస్థితిని గమనిస్తామని ఎస్పీ వివరించారు.భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, టిటిడి మరియు ఇతర విభాగాలతో సమన్వయంగా పోలీసులు పనిచేస్తారని ఆయన స్పష్టం చేశారు. ప్రవేటు, సొంత వాహనాల్లో కంటే అర్టీసీ బస్సుల్లో భక్తులు తిరుమలకు రావాలని విజ్ఞప్తి. చేసార టీటీడీ CV&SO మురళీకృష్ణ ఐపీస్. మాట్లాడుతూ బ్రహ్మోత్సవల్లో 1,500 మంది విజిలెన్స్ సిబ్బంది బ్రహ్మోత్సవాల



విధుల్లో పాల్గొంటున్నారనివిజిలెన్స్ తో పాటు అనుబంధ విభాగాలైన ఆక్టోపస్, ఎన్డీ.ఆర్.ఎఫ్ బలగాలు నిరంతరం భక్తుల భద్రతను పర్యవేక్షిస్తారని,నిఘా వ్యవస్థలో ఎలాంటి లోపం లేకుండా పనిచేస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తుందని,తిరుమల తిరుపతిలో ఎక్కడెక్కడ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నాయి.వాటికి డైరెక్షన్ తెలియపరిచే వీడియో విడుదల చేస్తామన్నారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లోకి వచ్చే భక్తులు పాదరక్షలు, లగేజీ తీసుకురావద్దని మనవి చేసారు.స్వామివారి వాహనసేవపై చిల్లర నాణేలు విసరడం నిషేధమని భక్తులు టీటీడీ, పోలీసులు సూచనలు పాటించి. బ్రహ్మోత్సవాలు సక్సెస్ కు సహకరించాలని కోరుతున్నాంమన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవిమనోహర చారి శాంతిభద్రత, రామకృష్ణ తిరుమల, కులశేఖర్ మరియు పోలీస్ అధికారులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## తిరుపతి తిరుమలలో టీటీడీ అదనపు ఈవో

### తిరుపతి ఎస్పీ భక్తులకు భద్రత సమావేశం

తిరుపతి (ఎల్లో సింగం)

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భద్రతా ఏర్పాట్లు పూర్తి. గతేడాది బ్రహ్మోత్సవాల్లో లోపాలను గుర్తించి సవరించాం.
భక్తులకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు.
తిరుపతిలో ఐదు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశాం.
తిరుపతి పార్కింగ్ స్థలాల్లో అన్నప్రసాదాలు, నీరు పంపిణీ. గరుడ సేవ రోజున భక్తులను ప్రజారవాణాలో తరలిస్తాం.
4 వేల సీసీ కెమెరాల ద్వారా బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ.
వీఐపీల భద్రత కోసం ప్రత్యేక బలగాలను నియమించాం ,తిరుపతి ఎస్పీ
బ్రహ్మోత్సవాల విధుల్లో 1500 మంది విజిలెన్స్ సిబ్బంది.
భక్తుల భద్రత పర్యవేక్షణకు ఆక్టోపస్, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు.తిరుమల, తిరుపతిలో పార్కింగ్ స్థలాల వివరాల వీడియో విడుదల చేస్తాం.
భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తిరుమలకు రావాలని విజ్ఞప్తి. గ్యాలరీల్లోకి వచ్చే భక్తులు పాదరక్షలు, లగేజీ తీసుకురావద్దని మనవి. భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తిరుమలకు రావాలని విజ్ఞప్తి. గ్యాలరీల్లోకి వచ్చే భక్తులు స్వామివారి వాహనసేవపై చిల్లర నాణేలు విసరడం నిషేధం.
బ్రహ్మోత్సవాల విజయవంతానికి భక్తులు సహకరించాలి : టీటీడీ ముఖ్య భద్రతాధికారి మురళీకృష్ణ

## తుళ్లూరు పి.హెచ్.సి ని అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

గుంటూరు, ఎల్లో సింగం

తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు వివరాలను రిజిస్టర్ లో తనిఖీ చేశారు. హాజరు బాగుండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మందుల నిల్వలు, ట్యాబ్లెట్స్, ఇంజక్షన్ లు వాడకం, కాల పరిమితి వివరాలు పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీసారు. రాత్రి సమయంలో సెక్యూరిటీ ఉంటే బాగుంటుందని, సామాజిక ఆసుపత్రి స్థాయికి పెంచాలని స్థానికులు కోరారు. సి. హెచ్.సి వలన రేయింబవళ్ళు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రజలు తెలియజేయగా వాటిపై చర్యలు చేపడతామని అన్నారు. ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేస్తామని ఆమె చెప్పారు.సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. మరగ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలు



తీసుకోవాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని ఆమె సూచించారు. అనారోగ్య లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. ఏ ప్రాంతంలో అయినా ఎక్కువగా జ్వరాలు లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే తక్షణం ఇంటింటి సర్వే చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించిన అబ్దుల్ అజీజ్

గుంటూరు, ఎల్లో సింగం

గుంటూరు లోని పలు వక్ఫ్ ఆస్తులను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. గుంటూరు లోని వాసవి నగర్ మరియు రెడ్డిపాలెంలలోని నిర్కి సర్వీసెస్, షాహీ జామియా మసీదు లకు సంబంధించిన 260 ఎకరాల భూములను పరిశీలించారు. అనంతరం గుంటూరు లాలా పేట లోని షాహీ జామియా మసీదు కు విచ్చేసి ముత్తవల్లీలు,



పేష్ ఇమామ్ లతో సమావేశమయ్యారు. భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీటి అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందిస్తామని, ఆదాయాన్ని పెంచి నిరుపేద ముస్లిం ల అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గుంటూరు జిల్లా కలెక్టర్ తమీం అన్సారీయా ను మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు జిల్లా లోని పలు వక్ఫ్ సమస్యల పై ఇరువురు చర్చించారు. వారితో పాటు వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ, డీఆర్వో ఖాజావలి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఉన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆనందంగా ఉంటుంది

వైద్యాధికారిణి ఉమాదేవి





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

దేశంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం సమాజం ఆరోగ్యంగా ఉంటుందని బాడంగి మండలం పీహెచ్ సీ ఆయు ర్వేద వైద్యాధికారిణి శెట్టి ఉమాదేవి అ న్నారు.గురువారం రెండవ రోజు స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభినయన్ కార్య క్రామాన్ని బాడంగి పీ హెచ్ సీ లో నిర్వ హించారు.ఈ సందర్భంగా వివిధ పాఠ శాలలకు చెందిన బాలికలకు,మహిళల కు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రధానంగా యోగా మెడిటేషన్ నేర్చుకొని ఇంటి దగ్గ రే మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రధానంగా యోగా మెడిటేషన్ నేర్చుకొని ఇంటి దగ్గ రే ప్రతిరోజు ఉదయం సాయంత్రం అర గంట పాటు ఆసనాలు వేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అన్నారు.మహి ళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం కూ డా ఆరోగ్యకరంగా ఉంటుందని ఆమె తెలిపారు.వంటింటి పోపులు పెట్టే గృహి ణులకు మంచి ఔషధమని, వంటింట్లో ఉండే వెల్లుల్లి కరివేపాకు అల్లం ఇలా ప్రతి ఒక్కటి ఆరోగ్యానికి మంచిదని అన్నారు. స్త్రీలలో క్యాన్సర్ రక్తపోటు షుగర్ వంటి వ్యాధులను నిరోధించు కోవడానికి ఆరోగ్యంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.వివ ధ రోగాలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వివిధరకాల వ్యాధుల పట్ల మహిళలకు, బాలికలకు అవగాహ న కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహె చ్ సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

# దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

## ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ,ఎల్లో సింగం

ఇంద్రకీలాద్రి పై ఈ నెల 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాల ఏర్పాట్లను విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గురువారం పరిశీలించారు. ఇంద్రకీలాద్రి నుంచి కాలి నడకన క్యూలైన్ల వ్యవస్థను ఈ ఓ శీనా నాయక్ మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరి స్వయంగా పనులను పర్యవేక్షించారు. దుర్గగుడి ఘాట్ రోడ్డు, రథం సెంటర్, కెనాల్ రోడ్డు తదితర ఏరియాలను కాలినడకన వెళ్లి పరిశీలించారు. క్యూలైన్లలో సైతం నడిచి పరిశీలించారు.. భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అధికారులందరూ పనిచేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సుజనా చౌదరి ఆదేశించారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఈ ఓ శీనా నాయక్ కు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఈ ఓ శీనా నాయక్ కు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే సుజనా దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ ఓ శీనా నాయక్ ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

**మరింత ఘనంగా నిర్వహిస్తాం: ఎమ్మెల్యే సుజనా చౌదరి**

గత ఏడాది కన్నా ఘనంగా దసరా ఉత్సవాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే సుజనా తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోనరావు, బోండా ఉమా మహేశ్వరరావు , కూటమి నేతలందరి సమన్వయంతో సమిష్టిగా దసరా ఉత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. గతం లో ఎదురైన సమస్యలను అధిగమించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హోల్డింగ్ ఏరియాల ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ , భక్తుల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. దసరా ఉత్సవాలతో పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ ను కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి



శ్రీరామ్ , ఆర్య వైశ్య మహా సభ గౌరవాధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్,జనసేన పార్టీ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన పార్టీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ తిరుపతి సురేష్ , కూటమి నేతలు తిరుపతి అనూష, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్, రెడ్డిపల్లి రాజు, మంగళపురి మహేష్ అజీజ్,బ్రహ్మారెడ్డి, దొడ్ల రాజా, సత్యసాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో

## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి,(ఎల్లో సింగం)

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.




**శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు**

శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకోసం ఆలయంలో విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలకు సెప్టెంబరు 22న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవ కలశ స్థాపన, వాస్తుపూజ నిర్వహిస్తారు.ఇందులో భాగంగా సెప్టెంబరు 23న శ్రీ కామాక్షి దేవి, సెప్టెంబరు 24న శ్రీ ఆదిపరాశక్తి, సెప్టెంబరు 25న మావడి సేవ అలంకారం, సెప్టెంబరు 26న శ్రీ గాయత్రి అలంకారం, సెప్టెంబరు 27న బాల త్రిపుర సుందరి, సెప్టెంబరు 28న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, సెప్టెంబరు 29న శ్రీఅన్నపూర్ణాదేవి, సెప్టెంబరు 30న శ్రీ మహిషాసురమర్ధిని, అక్టోబరు 1న శ్రీ సరస్వతి దేవి, అక్టోబరు 2న శ్రీ శివపార్వతుల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 2న చివరిరోజు శ్రీ అభయహస్త ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, దేవి భాగవతంపై పురాణ ప్రవచనం, లలితసహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించండి

## జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, ఎల్లో సింగం

పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియచెప్పేలా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీరాజ్, డ్వామా, రహదారులు భవనాలు శాఖల అధికారులతో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అమలుపై చర్చించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భారతదేశాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ప్రారంభించబడిన స్వచ్ఛభారత్ మిషన్ అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు పరిసరాల పరిశుభ్రతలో ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

# కూచిపూడి అభివృద్ధికి చర్యలు : జిల్లా కలెక్టర్

మచిలీపట్నం, ఎల్లో సింగం

కూచిపూడి గ్రామాన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో డిఆర్ఓ కే చంద్రశేఖరరావుతో కలిసి కూచిపూడి గ్రామ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రీయ గ్రామీణ స్వచ్ఛ అభయాన్ కింద కూచిపూడిలోని ఆయా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని, ప్రతిపాదించిన పనులకు అంచనాలు తయారు చేసి సమర్పించాలన్నారు. పామర్రు నుంచి కూచిపూడి, అదేవిధంగా కళాక్షేత్రం యూనివర్సిటీకి చేరుకునే ఐలూరు రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని డ్రైనేజీ మరమ్మతులను చేపట్టాలని అందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేస్తామన్నారు. రెగ్యులర్ నృత్య కోర్సులతో పాటు సెలవుల్లో రోజుల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేస్తామన్నారు. రెగ్యులర్ నృత్య కోర్సులతో పాటు సెలవుల్లో రోజుల్లో వారాలు, నెలల షార్ట్ కోర్సులు నిర్వహించే విధంగా చూడాలని, తద్వారా ఎక్కువ మందిని ఆకర్షించడానికి అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూచిపూడి నృత్యం నేర్చుకుని ఉన్నత స్థానంలో ఉన్న ప్రముఖులను గుర్తించి కళాక్షేత్రం



అభివృద్ధికి సహకారం కోరాలని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అదేవిధంగా కూచిపూడి గ్రామ మహిళలు తయారు చేసిన కూచిపూడి నృత్య దుస్తులు, జడలు, గజ్జలు తదితర వస్తువులకుమార్కెటింగ్ సౌకర్యం కల్పించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయన కళాక్షేత్ర యూనివర్సిటీకి ఉపకులపతిని నియమించాలని ఫోన్ ద్వారా ఉన్నతాధికారులను కోరారు.సమావేశంలో పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ ఏడి లజవంతి నాయుడు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి రామ లక్ష్మణరావు, కన్సల్టెంట్ సాహితి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, మొవ్వ ఎంపీడీవో డి సుహాసిని, తహసీల్దారు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెంలో మేన్ హోల్స్ శుభ్రం

గుంటూరు, ఎల్లో సింగం



తురకపాలెంలో కాలువలకు ఉన్న మేన్ హోల్స్ శుభ్రం చేసే కార్యక్రమాన్ని పంచాయతీ అధికారులు గురువారం చేపట్టారు. కాగా ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓ.హెచ్.ఎస్.ఆర్) నీటి పథకాల ఆటో క్లోరినేషన్ మిషన్ లను అమర్చారు. తురకపాలెంలో బుధవారం పర్యటించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తాగునీటి పథకాల క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి గ్రామంలో గురువారం పర్యటించి పలు పనులను చేపట్టారు. మేన్ హోల్స్ వద్ద పారిశుధ్య పనులు సక్రమంగా జరగటం లేదని తెలియజేయడంతో జిల్లా పంచాయతీ అధికారికి వాటిపై ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం ప్రత్యేకంగా మేన్ హోల్స్ వద్ద పారిశుధ్య పనులు చేపట్టారు.

# స్వచ్ఛతోత్సవ అవగాహన ర్యాలీ

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా




గుంటూరు, ఎల్లో సింగం

గుంటూరు జిల్లాని క్లీన్, గ్రీన్ జిల్లాగా మార్చుకోవడానికి, జిఎంసిని జాతీయ స్థాయిలో నంబర్ 1 స్థానంలో నిలిపేలా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా కోరారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా గురువారం గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి హిందూ కాలేజి కూడలి వరకు జరిగిన స్వచ్ఛతోత్సవ అవగాహన ర్యాలీని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహ్మద్ నసీర్, ఏపి హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, జిఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, జిల్లా, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, కలెక్టరేట్ ఎదుట ఉన్న ఐలాండ్ కు స్వచ్ఛ పెయింటింగ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏడాది అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్ గా జరుపుకుంటున్నామని, అందులో భాగంగా ఈ ఏడాది ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవ 2025పై వివిధ కార్యక్రమాలు నిర్వహించడంకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారా జిల్లాని స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దుకోవడంలో అధికార యంత్రంగానికి సహకరించాలని కోరారు.అనంతరం జిల్లాలో డయేరియా కేసుల అంశంపై మాట్లాడుతూ జిజిహెచ్ లో బుధవారానికి 33 మంది డయేరియా లక్షణాలతో 17 ప్రాంతాల నుండి అడ్మిట్ అయ్యారని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. వారి నివాస ప్రాంతాల్లో ఇప్పటికే త్రాగునీటి శ్యాంపిల్స్ తీసి ల్యాబ్ కి పంపామన్నారు. ప్రజలు అందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, వైద్యుల ప్రాథమిక నివేదిక మేరకు జిజిహెచ్ లో చికిత్స పొందుతున్నవారు తీసుకున్నఆహారం కలుషితం వలన డయేరియా ప్రబలిందని తెలిసిందన్నారు. అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో త్రాగునీటి శ్యాంపిల్స్ తీస్తున్నామని, పైప్ లైన్ లీకులను గుర్తిస్తున్నామని, వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండి, ఎక్కడైనా కేసులు వస్తే తక్షణం సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్నివిభాగాల అధికారులతో డయేరియా పై ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, అన్నివిభాగాల అధికారులతో డయేరియా పై ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, మీడియా కూడా వాస్తవాలను చెక్ చేసుకొని వార్తలు ప్రబ్లిష్ చేయాలని కోరారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్గించేందుకు ర్యాలీలు, సభలు ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా గురువారం చేపట్టిన మెగా మాస్ ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాలలో గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకోవాడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్ధులు, యువతను భాగస్వాములను చేస్తామన్నారు.శాసన సభ్యులు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఇళ్లు, వీధి స్వచ్ఛంగా ఉండాలని మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రధాని స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ప్లాస్టిక్ వినియోగం నిషేధం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. గుంటూరు నగరాన్ని సుందర, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకోవడానికి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని, నగర ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. డయేరియా కేసుల గూర్చి మాట్లాడుతూ కేసులు నమోదు అయిన వారిని పరిశీలిస్తే వారి కుటుంబంలో ఒక్కరికే వచ్చిందని, అంటే వైద్యుల ప్రాథమిక రిపోర్ట్ మేరకు ఆహార కలుషితం వలన ప్రబలిందన్నారు. అధికారులు ముందస్తుగా పారిశుద్యం, త్రాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అనంతరం కలెక్టరేట్ నుండి హిందూ కాలేజి జంక్షన్ వరకు ర్యాలీ చేసి, ర్యాలీలోని వారితో జిఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజిలా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపించారు.కార్యక్రమంలో డిఆర్ఓ ఖాజావలి, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, అధికారులు, కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## విజయవాడకి పునర్వైభవం విజయవాడ ఉత్సవ్ తో రానుంది

### ఆటోనగరలో ఐలా, ఆటో నగర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, ఫ్లాష్ మాబ్స్



విజయవాడ, ఎల్లో సింగం

విజయవాడ పున్వరైభవం విజయవాడ ఉత్సవ్ తో తిరిగి రానుందని ఆటోనగర్ ఐలా సంస్థ, ఆటోనగర్ అసోసియేషన్స్ నాయకులు అభిప్రాయపడ్డారు. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆటోనగర్ లో ఐలా సంస్థ, ఆటోనగర్ అసోసియేషన్స్ నాయకులు భారీ బైక్ ర్యాలీ, ఫ్లాష్ మాబ్స్ కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కార్మికులు, యువకులు విజయవాడ ఉత్సవ్ క్యాపులు, టీ షర్ట్ లు ధరించి బైక్ పై సందడి చేశారు. ఆటోనగర్ బస్ టెర్మినల్ దగ్గర గల వంద అడుగుల రోడ్డు నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ డిస్ పోజల్ రోడ్డు, టైర్ మార్కెట్ రోడ్డు, పంటకాలవ రోడ్డు, సాయి హొటల్ సెంటర్ లమీదుగా ఆటోనగర్ మొత్తం సాగింది. ప్రతి సెంటర్ యువకులు ఫ్లాష్ మాబ్ నిర్వహించి సందడి చేశారు. నగర వాసులు విజయవాడ ఉత్సవ్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఐలా , ఆటోనగర్ అసోసియేషన్ నాయకుడు కోరారు. విజయవాడ సంస్కృతి, కళలు, సంప్రదాయాలు ఉట్టిపటేలా విజయవాడ ఉత్సవ్ ను సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే విజయవాడ ఉత్సవ్ ను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, ఆటోనగర్ ఎలక్ట్రికల్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ కలామ్, అసోసియేషన్ సభ్యులు గొల్లపూడి నాగేశ్వరరావు, జాస్తి సురేష్, కొడూరు ఆంజనేయులు, అబ్దుల్ మతిన్, వేముల దుర్గరావు, పామర్తి కిషోర్, దండమూడి సుబ్బారావు, ప్రేమచంద్ లతో పాటు నగర వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల సమాచారానికి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్



గుంటూరు, ఎల్లో సింగం

సీజనల్ వ్యాధుల సమాచారానికి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతెలిపారు. ప్రస్తుత వాతావరణ మార్పుల దృష్ట్యా గుంటూరు జిల్లాలో అంటు వ్యాదులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తతతో ఉండాలని కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 0863-2234014 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో ఏ ప్రాంతంలో అయినా ఆరోగ్య సంబంధిత సమస్యలు, అంటు వ్యాధులు, అతిసార, డెంగ్యూ, మలేరియా వంటి ఏ సమస్య ఉన్నా, అనుమానాలు ఉన్నా తక్షణం కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఏ ప్రాంతంలో అయినా ఆరోగ్య సంబంధిత సమస్యలు, అంటు వ్యాధులు, అతిసార, డెంగ్యూ, మలేరియా వంటి ఏ సమస్య ఉన్నా, అనుమానాలు ఉన్నా తక్షణం కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. మరగకాచి చల్లార్చిన మంచినీటిని మాత్రమే త్రాగాలని పిలుపునిచ్చారు. ఏవైనా అనారోగ్య లక్షణాలను గుర్తించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని అన్నారు. వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, సురక్షితం లేనివిధంగా విక్రయిస్తున్న ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోరాదని తెలిపారు. వ్యాధులు పట్ల ముఖ్యంగా అంటువ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, వైద్య అధికారులు, జిల్లా యంత్రాంగం అందిస్తున్న సూచనలు, సలహాలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## గొల్లపూడి ఎగ్జిబిషన్ కి జరిగిన భూమి పూజ

**-మొదలైన గొల్లపూడి ఎగ్జిబిషన్ పనులు**

**-పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీయే కూటమి నేతలు**



విజయవాడ, ఎల్లో సింగం

సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ లో భాగంగా గొల్లపూడి లో ఏర్పాటు చేయనున్న ఎగ్జిబిషన్ కి భూమి పూజ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు పాల్గొని ఎలాంటి విఘ్నాలు లేకుండా జయప్రదం కావాలని ప్రార్థించారు. దాదాపు పన్నెండు సంవత్సరాల తర్వాత విజయవాడలో ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో ఎగ్జిబిషన్ మొదలు కానుండటం ఎంతో ఎన్డీయే కూటమి నేతలు పాల్గొని ఎలాంటి విఘ్నాలు లేకుండా జయప్రదం కావాలని ప్రార్థించారు. దాదాపు పన్నెండు సంవత్సరాల తర్వాత విజయవాడలో ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో ఎగ్జిబిషన్ మొదలు కానుండటం ఎంతో ఆనందంగా వుందని నేతలు అభిప్రాయపడ్డారు. అమ్మవారి ఆశీస్సులతో విజయవాడ ఉత్సవ్ విజయవంతంగా జరుగుతుందన్నారు. ప్రజలు విజయవాడ ఉత్సవ్ కోసం, యంగ్ జనరేషన్ తో పాటు చిన్నారులు ఎగ్జిబిషన్ ఫీలింగ్ ఎక్స్పిరియన్స్ చేయటానికి ఆసక్తి ఎదురు చూస్తున్నారన్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో విజయవాడ ఉత్సవ్ విజయవంతంగా జరుగుతుందన్నారు. ప్రజలు విజయవాడ ఉత్సవ్ కోసం, యంగ్ జనరేషన్ తో పాటు చిన్నారులు ఎగ్జిబిషన్ ఫీలింగ్ ఎక్స్పిరియన్స్ చేయటానికి ఆసక్తి ఎదురు చూస్తున్నారన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, బిజెపి మైలవరం నియోజకవర్గం ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, మైలవరం జనసేన ఇన్చార్జ్ అక్కల గాంధీ, శ్రేయాస్ డైరెక్టర్ శ్రీనివాస్ టిడిపి నేతలు బొమ్మసాని సుబ్బారావు , నారద,గోపాలకృష్ణ, చలపతి, కోటేశ్వరరావు, పద్మశేఖర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి 13,050 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం

## - వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి,ఎల్లో సింగం

రాష్ట్రానికి 13,050 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తూ గురువారం కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 20వ తేదీకి గంగవరం పోర్ట్ కు యూరియా రాష్ట్రానికి చేరుతుందని అన్నారు. ఈ కేటాయింపుతో రైతులకు మరింత వెసులుబాటు లభిస్తుందని , రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. రైతుల భవిష్యత్తు కోసం కూటమి దృఢంగా నిలబడి ఉందని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి రైతు అవసరాలను, సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సమగ్ర దృష్టితో ముందుకొస్తుందని, రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటలకు సరైన మార్కెటింగ్‌ను అందించడం కూటమి లక్ష్యమని తెలిపారు. సీఎం చంద్రబాబు చొరవతోనే ఇతర రాష్ట్రాల కన్నా అధిక మొత్తంలో రాష్ట్రానికి యూరియాను కేంద్రం కేటాయిస్తుందని మంత్రి అచ్చెన్న తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్



రంపచోడవరం ఎల్లో సింగం ప్రతినిధి):

గురువారం దేవి పట్నం మండలం పెద్ద బీంపల్లి 1,2 అదేవిధంగా కంబలంపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ , రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్పర్సన్ ఎస్.బొజ్జి రెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, పర్యటించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు ల్యాండ్ టు ల్యాండ్, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని,అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు పొందిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, కొన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన గృహాలు సకాలంలో పూర్తి చేయాలని, ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పూర్తిస్థాయిలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అదేవిధంగా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వచ్చిన సమస్యల దరఖాస్తు అన్నిటిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిబంధనల ప్రకారం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు ఇంద్రజిత్ కుమార్, విజయభారతి సాయి ఇరువురు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కరక సత్యనారాయణ, ఎంపీడీవో సాల్మన్ రాజ్, డిప్యూటీ తహసిల్దార్ త్రిమూర్తులు ఆర్ అండ్ ఆర్ అధికారులు ఆర్ అండ్ ఆర్ కాలనీలా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల వైద్యానికి భరోసా

## -రాజకీయాలకతీతంగా సేవలు

## -ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ, ఎల్లో సింగం

పేద కుటుంబాలకు, అత్యవసర వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. భవాని పురం ఎన్డీఏ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గంలోని 18 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను గురువారం ఆయన అందజేశారు. రూ 14 లక్షల 48 వేలను అందించినట్లు ఎమ్మెల్యే సుజనా తెలిపారు. ఆర్థికంగా, బలహీనంగా ఉన్న రోగులకు, పేద వర్గాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రాజకీయాల కతీతంగా , అవినీతికి తావు లేకుండా సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్నామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. పశ్చిమ ప్రజలకు ఎల్లవేళలా సేవలందించడానికి ఎన్డీఏ కార్యాలయం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు..ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఆర్య వైశ్య మహా సభ గౌరవాధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక ఆర్థికంగా, బలహీనంగా ఉన్న రోగులకు, పేద వర్గాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రాజకీయాల కతీతంగా , అవినీతికి తావు లేకుండా సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్నామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. పశ్చిమ ప్రజలకు ఎల్లవేళలా సేవలందించడానికి ఎన్డీఏ కార్యాలయం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు..ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఆర్య వైశ్య మహా సభ గౌరవాధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్,జనసేన పార్టీ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన పార్టీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ తిరుపతి సురేష్ , కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, మరుపిళ్ళ రాజేష్ , అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, కూటమి నేతలు తిరుపతి అనూష, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్, రెడ్డిపల్లి రాజు, బొల్లేపల్లి కోటేశ్వరరావు, అబ్దుల్ ఖాదర్ , ఏలూరి సాయి కూటమి నేతలు తిరుపతి అనూష, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్, రెడ్డిపల్లి రాజు, బొల్లేపల్లి కోటేశ్వరరావు, అబ్దుల్ ఖాదర్ , ఏలూరి సాయి శరత్, నున్న కృష్ణ, పగడాల కృష్ణ,డాక్టర్ సీ హెచ్ హనుమంతరావు, పీవీ చిన సుబ్బయ్య, అలుగుండ్ల సుబ్బారెడ్డి , గోళ్ళ విశ్వేశ్వరరావు, బడుగు వెంకన్న,చినబాబు, ఉమాకాంత్, వేవిన నాగరాజు, పొట్టి శ్రీహరి,మంగళపురి మహేష్ అజీజ్,బ్రహ్మారెడ్డి, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా వేణు గుండ్లూరి జన్మదిన వేడుకలు





తిరుపతి, సెప్టెంబర్ 18(ఎల్లో సింగం)

సీనియర్ రిపోర్టర్ వేణు గుండ్లూరి జన్మదిన వేడుకలు గురువారం నగరంలో ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులు, మిత్రులు, జర్నలిస్టులు కలిసి కేక్ కట్ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం హిందూ విలేకరుల సమితి నాయకులు వేణు గుండ్లూరిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ వేణు గుండ్లూరి తన వృత్తి జీవితంలో చాలా తక్కువ సమయంలోనే నిబద్ధతతో, సమాజం పట్ల బాధ్యతతో పనిచేస్తూ ప్రజలకు నిజాన్ని నిర్భయంగా అందించే జర్నలిస్టుగా మంచి పేరు సంపాదించారని కొనియాడారు. అదేవిధంగా హిందూ విలేకరుల సమితి జాయింట్ సెక్రటరీగా హిందూ సమాజ అభ్యున్నతి కోసం, హిందూత్వ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.జర్నలిస్టు వృత్తి సవాళ్లతో నిండినప్పటికీ వేణు గుండ్లూరి తన ధైర్యం, కష్టపడి పనిచేసే స్వభావం, నిజాయితీతో విశేషమైన స్థానం సంపాదించారని పలువురు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్ ముని రామిరెడ్డి, రాజేష్, జ్యోతినాథ్ యాదవ్, గోకుల్, పొన్న రవికుమార్, లిఖిత్ సాయి, రసజ్ఞ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా స్థాయి కళా ఉత్సవం సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకున్న గిన్నరపు సేవిత శ్రీ వైష్ణవి

## కలెక్టర్ జితేష్ పటేల్ చేతుల మీదుగా మోమోంటాం అందుకున్న సేవిత శ్రీ వైష్ణవి



భద్రాద్రి కొత్తగూడెం ఎల్లో సింగం ప్రతినిధి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ఏర్పాట్ చేసిన జిల్లా స్థాయి కళా ఉత్సవం ఆధ్వర్యంలో ఏర్పాట్ చేసిన కార్యక్రమములో జిల్లా వారిగా అన్ని స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా నవభారత్ స్కూల్ విద్యార్థినిగిన్నరపు సేవిత శ్రీ వైష్ణవి సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం గెలుచుకో నీ స్టేట్ లెవల్ కి సెలక్ట్ అయ్యింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ సేవిత శ్రీ వైష్ణవి అభినందించి మోమోరటం మరియు ప్రశంసా పత్రం అందించారు వైష్ణవి తల్లితండ్రులు నాగేందర్ అంబికా ఆనందం వ్యక్తం చేశారు

# స్వచ్ఛత తోనే ఆరోగ్యం...






**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
స్వచ్ఛ తోనే ఆరోగ్యమని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా మనమంతా కృషిచేయా లని నాయుడువలస పాఠశాల యాజ మాన్య కమిటీ వైస్ చైర్మన్ జె పైడితల్లి పిలుపునిచ్చారు.గురువారం పాఠశాల లో హెచ్ ఎం రెడ్డి వేణు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత పక్వడా కార్యక్ర మంలో భాగంగా తల్లిదండ్రుల సమావే శాన్ని నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆంగ్ల భాష పాఠశాల సహాయ కులు జె సి రాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా పారిశుద్ధ్యం మరియు పరిశు భ్రత,ఆరోగ్యంపై ప్రతి వా రికి అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరి సరాలను,మురుగు కాలువలును ఎప్ప టి కప్పుడు శుభ్రత పాటించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా నియంత్రణ పాటించాలని సూచించారు.దోమ కాటు నుండి రక్షణ కొరకు దోమతెరలను వాడాలని తెలిపారు.పర్యావరణానికి హాని కలగకుండా మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రు లు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమ్మ, రాజేశ్వరి, కృష్ణంనాయుడు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# స్వచ్ఛతా హి సేవలో భాగస్వామ్యులు కావాలి

## మద్దులూరి అమర్నాథ్



**చీరాల ఎల్లో సింగం**
స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా బుధవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు చేపట్టే స్వచ్ఛత హి సేవలు కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావాలని చీరాల నియోజకవర్గ యువ నాయకులు శ్రీ మద్దులూరి అమర్నాథ్ గారు కోరారు. స్వచ్ఛత హి సేవతో ఆరోగ్యకర దేశ నిర్మాణం దేశభక్తి పౌర బాధ్యతను శుభ్రతతో అనుసంధానిస్తుందని తెలిపారు ప్రజలను ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణంలో భాగ్యస్వామ్యులుగా మార్చేందుకు ప్రేరేపిస్తుందని చెప్పారు. చీరాలలో ఆరోగ్య శిబిరాలు మొక్కలు నాటడం ఇంటింటికి ప్రచారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. చీరాల రైల్వే స్టేషన్ దగ్గర స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శానిటైజింగ్ సిబ్బందితో మాట్లాడారు పరిసరాలను శుభ్రంగా, రైల్వే స్టేషన్ లో మరుగుదొడ్లు క్యాటరింగ్ ప్రదేశాలలో శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# కనికరం లేకుండా భార్యను చంపిన భర్త

**- చంపవద్దు అని వేడుకున్న అని వేడుకున్న దయ చూపను భర్త**

**- అనాధలైన ముగ్గురు పిల్లలు**

**- భార్యను చంపి అత్తమామలకు ఫోను**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ ఘటన కలకలం రేపుతుంది భర్తని ఎంతో అన్యోన్యంగా చూసుకునే ఆ భార్య ఇక లేదు అనే వార్త విన్న గుండెలు అవిసెలా రోదిస్తున్నది. “అమ్మ అమ్మ అంటూ పిల్లలు ఆర్తనాధాలతో ఏడ్పులు “

“అమ్మ లే మనం ఆడుకుందాం అంటూ కన్నీరు పెడుతున్న చిన్నారులు “ ఆ చిన్నారుల రోదన చూస్తే కన్నీళ్లు ఆగాని వైనం. ఆ ప్రబుద్ధుడు కామాంధుడు కనికరం చూపక భార్యను కర్కశంగా కొట్టి చంపిన భర్త.

వివరాలలోకి వెళితే :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్మగూడెం మండలం గంగోలు గ్రామానికి చెందిన పింగిలి శ్రీనివాస్ నవ్యశ్రీ ఇద్దరు భార్యాభర్తలు . ఎంతో అన్యోన్యంగా గత పది సంవత్సరాల నుంచి సాగుతున్న కాపురంలో చిచ్చు పెట్టింది ఎవరు? ఆ భార్యకు ఆ భర్త అంటే ఎంతో ప్రేమ. గత కొంతకాలంగా పింగిలి శ్రీనివాస్ ప్రవర్తనలో లోపం వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ఐ టి సి కర్మాగారం లో హెూటల్లో పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నారు. ఆ ప్రబుద్ధుడి ఆగడాలు గంగోలు లో ఉంటే సాగవని అక్కడి నుండి మఖ%శీ% మార్చి సారపాక మసీదు లైన్ లో మార్చాడు. అందరితో అన్యోన్యంగా ఆప్యాయంగా అణుకువగా ఉండటం ఆ భర్తకు నచ్చలేదు. భార్యపై కసిపించుకొని అనునిత్యం ఆమె కదలికలను పరిశీలన చేస్తూ ఉండేవాడు. ఇదే అదునుగా ప్రతి విషయం పింగిలి శ్రీనివాస్ అక్కకు చరవనిలో చరవేస్తూ అక్క ఆడబిడ్డ వాళ్ళ దగ్గరకు వచ్చి ఆమెను చిత్రహింసలకు గురి చేస్తూ ఉండేది ఈ విషయాన్ని నవ్య శ్రీ తన తల్లిదండ్రులకు ఎన్నోసార్లు విన్నవించగా తల్లిదండ్రులు నచ్చజెప్పి భర్తతో కాపురం చేయమని చెప్పేవారు తల్లిదండ్రుల మాటలే నేడు నవ్యశ్రీ జీవితానికి శాపంగా మారాయి. 10 సంవత్సరాలుగా కలిసి కాపురం చేసిన భార్యతో గత కొంతకాలంగా వాగ్వాదాలకు దిగుతూ భార్యను చిత్రహింసలకు గురి చేసేవాడు . ఎన్నిసార్లు వద్దు అని వారించినా భర్త వినకుండా పదేపదే ఆమెను కొడుతూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పాలు చేస్తూ ఆనందాన్ని పొందుతూ ఉండేవాడు. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన తల్లి పై జాలి చూపని ఆ భర్త పిల్లల జీవితాలలో బుగ్గిపాలు పోసిన తండ్రిగా మిగిలిపోయాడు. పిల్లల అర్ధనాగాలకు కన్నీళ్లకు దిక్కెవరు వారి కన్నీరు తుడిచే తల్లి ఇక లేదు అని తెలిసిన వార్త వారు పెట్టిన కన్నీళ్లు ఎదుటివారి గుండెలను అవిశేలా చేశాయి. బతుకమ్మ సంబరాల వేడుకలో భాగంగా సారపాకలో దేవాలయంలో ఆ ప్రాంత మహిళలతో పాటు కలిసి మంగళవారం నాడు ఆమె కోలాటపాటలలో నృత్యం చేస్తూ అందరిని ఆనందపరిచింది. అందరికీ కోలాటం నేర్పుతూ నిత్యం సందడి చేస్తూ ఉండేది నవ్య శ్రీ. అంతలో ముంచుకొచ్చిన ఓ పెను తుఫాను ఆమె జీవితంలో భర్త రూపంలో శాసించింది. మంగళవారం అర్ధరాత్రి భార్యతో వాగ్వాదానికి దిగి భార్యను బలంగా తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే శ్రో కోల్పోయింది ఈ విషయాన్ని శ్రీనివాస్ బావమరుదులు సాయికుమార్ నవీన్ కుమార్ లకు చేరవేశాడు ఆసుపత్రికి తీసుకు వెళ్తున్నానని నమ్మబలికించి రాత్రికి రాత్రి హడావిడి చేశాడు చనిపోయిన తన భార్యను ఆటోలో ఎక్కించుకొని ఓ ప్రైవేట్ ఆర్ఎంపీ వద్దకు తీసుకువెళ్లగా అతని సలహాలు సూచనల మేరకు భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్లి వైద్యం చేపిస్తున్నట్టు నటించి వారి అత్తమామలను నమ్మించాడు. వారు హారాలు తీసి వివరాలు సేకరించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించుకున్నారు. ఈ విషయంపై శ్రీనివాసుని బావమరుదులు నిలదీయగా నా జీవితం నాశనమైపోతుంది నాపై జాలీ దయ చూపండి అంటూ వారిని వేడుకుంటున్నారు. ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం హరిజనవాడ గ్రామస్తుల స్పందించి ఆ ప్రబుద్ధుడికి బుద్ధి చెప్పాలరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నుంచి శ్రీనివాస్ తన భార్య మృతదేహాన్ని ఎవరికీ చెప్పకుండా అంబులెన్స్ లో ఎక్కించుకొని ధైర్య సాహసాలతో తన ఊరికి వెళ్లి అంతిక్రియలు ప్రారంభించలని భావించిన ఆ మహానుభావుడు. తగిన రీతిలో గుణపాఠం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో

## ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకలు



**ముదినేపల్లి:ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**
ముదినేపల్లిలో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలు ముదినేపల్లి మండల బిజెపి పార్టీ కార్యాలయం ఆటోనగర్ లో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి,150 మంది పేదలు మరియు వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరు మీద ఒక మొక్కని నాటారు. డీఎస్సీ లో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సంపాదించిన ఐలూరి తేజస్విని గౌరవనీయులు శాసనసభ్యులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి అసెంబ్లీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ,జనసేన మండల అధ్యక్షుడు వీరికి వెంకటేశ్వరరావు ,వేల్పూరి నానాజీ ,బిజెపి మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి వత్తమిల్లి ప్రసాద్, మేలిమి చిట్టిబాబు, పసుపులేటి నరసింహారావు, చిత్తూరు శివప్రసాద్, జనసేన నాయకులు అబ్బిశెట్టి నాగబాబుజ భాసినశెట్టి కిషోర్, పైడిపాటి శివశంకర్ ,కోడూరు శేషుబాబు, దావు నాగరాజు, కొత్తూరు విటల్, పరసా విశ్వేశ్వరరావు, ముప్వ ఫణీంద్ర,మీసాల సత్యనారాయణ, కొల్లిపర నాగరాజు ,భుజంగ వెంకట నరసింహారావు,గుడిసె సురేష్,గుడివాడ వేణు,శివప్రసాద్, మోటిపల్లి హనుమ మరియు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖ పార్లమెంట్ సభ్యులు మాతుకుమిల్లిశ్రీ

## భరతును కలిసిన రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి



**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 18 :-**
శృంగవరపుకోట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మరియు రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు రత్నాజీ కొత్తవలస మండల పిఎసిఎస్ చైర్మన్ కోళ్ల శ్రీనుతో కలిసి విశాఖ ఎంవిపి కాలనీలో గల ఎంపీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు మాతుకు మిల్లి శ్రీ భరతను మర్యాదపూర్వకంగా కలిసి 21 ఆదివారం నాడు కొత్తవలస మండలం తుమ్మకాపల్లి పంచాయతీలో గల ఎమ్మెస్సార్ కన్వెన్షన్ లో జరుగు దాసరి కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ అభినందన సభకు హాజరు కావలసిందిగా ఆహ్వానం పలికారు అనంతరం శృంగవరపుకోట నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో శృంగవరపుకోట గిరిజన గ్రామాలతో కొంచెం వెనుకబడి ఉన్నందున ఎంపీ నిధులను అత్యధికంగా నియోజకవర్గముకు కేటాయించేటట్టు చూడాలని కోరినట్లు తెలిపారు విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో శృంగవరపుకోట గిరిజన గ్రామాలతో కొంచెం వెనుకబడి ఉన్నందున ఎంపీ నిధులను అత్యధికంగా నియోజకవర్గముకు కేటాయించేటట్టు చూడాలని కోరినట్లు తెలిపారు సానుకూలంగా స్పందించిన ఎంపీ శ్రీ భరత్ శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లాలం అర్జున్ రావు నిమ్మలపాలెం క్లస్టర్ ఇంచార్జ్ సాగర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# జల సంరక్షణ ప్రజలందరి సామాజిక భాధ్యత...

## ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవంలో సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు.




విజయవాడ ఎల్లో సింగం

నీటిని వృధా చేస్తే...భవిష్యత్ తరాల కళ్ళల్లో నీటిని చూడవలసి వస్తుందని సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు అన్నారు. ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం సందర్భం గా ఈ రోజు ఉదయం విజయవాడ లోని రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యాలయం నుంచి సమాజం లో నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఇదే విషయమై అయన మాట్లాడుతూ 2003 నుంచి ప్రపంచ వ్యాప్తం గా ఇదే రోజున ప్రపంచంలో ఉన్న సమాజం లోని ప్రజలందరూ నదులు, వాగులు , చెరువులు , వంకలు తదితర నీటి వ్యవస్థలను పర్యవేక్షిస్తూ నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు అందరు నీరు అనేది సామజిక ఆస్తిగా భావించాలని ప్రపంచం లో ఎక్కడైనా అందుబాటులో వున్న నీటిలో 97 శాతం సముద్ర జలాలుగా ఉప్పుతో నిండి ఉంటుందని ఒక్క శాతం అంటార్కిటికా , హిమాలయాల వంటి మంచు వ్యవస్థలలో ఉంటుందని కేవలం రెండు శాతం మాత్రమే మానవుల వ్యక్తి గత అవసరానికి , వ్యవసాయానికి , పారిశ్రామిక రంగానికి అందుబాటులో ఉంటుందని, అందుబాటులో ఉన్న నీటిలో 70 శాతం వ్యవసాయానికి 22 శాతం పరిశ్రమలకు 8 శాతం వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటున్నామని... ఉదాహరణకు కేజీ బియ్యం తయారుకావడానికి 3 వేల లీటర్లు నీరు అవసరం అని , కేజీ గోధుమలు తయారుకావడానికి 1500 లీటర్ల నీరు అవసరం అని, కేజీ మాంసం తయారు కావడానికి 10,000 లీటర్ల నీరు అవసరం అని కేజీ ఉక్కు తయారు కావడానికి 40,000 లీటర్ల నీరు అవసరం అని వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇదే స్ఫూర్తి తో 2015 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భారత దేశం లో మొట్టమొదటి సారిగా "నీరు–ప్రగతి" కార్యక్రమాన్ని చేపట్టి నవ్యాంధ్రలోని 665 మండలాల్లో గ్రామాల వారీగా , మండలాల వారీగా , జిల్లాల వారీగా నీటి లభ్యత అవసరం, మిగులు , కొరత తదితర విషయాల మీద సమగ్ర సర్వేచేసి పుస్తక రూపంలో నీటి సంఘాల అధ్యక్షులకు, రైతులకు ఇవ్వటం జరిగిందని నీటి సంఘాల అధ్యక్షులకు, రైతులకు ఇవ్వటం జరిగిందని అప్పటి సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా నీటి అవసరం 2750 టీఎంసీలు అవసరం ఉండగా పైనుంచి వచ్చే నదులు , భూగర్భం, చెరువులలో 2235 టీఎంసీలు అందుబాటులో ఉండి, 515 టీఎంసీలు కొరత ఉందని తేలిందని, దీనిని అధికమించడానికి నీరు ప్రగతిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పదమూడు జిల్లాలో నీటి సంరక్షణ అవగాహనా సదస్సులు నిర్వహించి 2015 నుంచి 2019 వరకూ చిన్న నీటిపారుదల , గ్రామీణ అభివృద్ధి , అటవీశాఖల నుంచి 18,000 కోట్లు వెచ్చించి సమాజంలోని నీటి సంఘాల ప్రతినిధులను, రైతులను , ప్రజలను భాగస్వాములు చేసి చెరువుల పూడికతీత,పంటకుంటల నిర్మాణం, చెక్ డ్యామ్ ల నిర్మాణం , కాల్వల పూడికతీత , గొలుసుకట్టు చెరువుల నిర్మాణం తదితర జల సంరక్షణ చర్యలు చేపట్టడం వలన రాష్ట్ర వ్యాప్తం గా 98 కోట్ల ఘణపు మీటర్ల మట్టిని పూడికతీయటం వలన 90 టీఎంసీలు భూగర్భ జలాలుగా మార్చబడి 6.75 లక్షల ఎకరాల ఆయకట్టు అదనంగా రాష్ట్రవ్యాప్తం గా సాగులోకి వచ్చిందని వివరించారు. ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం సందర్భంగా సమాజంలోని జలవనరుల శాఖ ఇంజనీర్లు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు నీటిని వృధా చేయకుండా చర్యలు తీసుకొని భావి తరాలకు కూడా నీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## చీరాల ఏరియా వైద్యశాలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**మద్దులూరి గౌరీ అమర్నాథ్, మించాలాసాంబశివరావ**





చీరాల ఎల్లో సింగం

చీరాల ఏరియా వైద్యశాలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చీరాల నియోజకవర్గ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ గారు మరియు చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు ప్రారంభిం చారు.

**ఈ సమావేశంలో యువ నాయకులు మాట్లాడుతూ :-**

"మహిళ ఆరోగ్యం - జాతీయ ఆరోగ్యం" అని ఆలోచించి " స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" ప్రారంబించడం సంతోషదాయకం అన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ - శక్తి వంతమైన, ఆరోగ్యవంతమైన కుటుంబానికి నిలయంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన మహిళల కోసం అన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం మహిళలు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. మహిళలు క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకొని మొదట దశలోనే మందులు వాడుకొని తగ్గించుకోవచ్చు అని అన్నారు. వైద్య రంగంలో క్యాన్సర్ వ్యాధికి అనేక రకాల మందులు వచ్చాయని మహిళలు భయపడ నవసరం లేదని అన్నారు. మంచి ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లో వార్డులను ఓపి విభాగాన్ని పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే విజయ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ఏపీ అసెంబ్లీ సమావేశాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం నియోజకవర్గంకు సంబంధించి పలు అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా జంఝావతి సాగునీటి ప్రాజెక్టు తో పాటు నియోజకవర్గం లోని పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్యే సమాయత్తమవుతున్నారు.జంఝావతి సాగునీటి ప్రాజెక్టు తో పాటు నియోజకవర్గం లోని పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్యే సమాయత్తమవుతున్నారు.

## మహిళల ఆరోగ్యం దేశ సౌభాగ్యం డాక్టర్ సాయిశ్రీ




వాయల్పాడు ఎల్లో సింగం

మహిళల ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని చింతపర్తి పీ. హెచ్. సి. ద్వితీయ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ అన్నారు. గురువారం స్ విటలం గ్రామం లో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమమును స్థానిక సర్పంచ్ శ్వేత అధ్యక్షతన లాంచనంగా ప్రారంభించారు. మహిళా ఆరోగ్యం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంములు పెద్ద పీట వేస్తున్నాయి. ఈ పౌష్టికాహారం గర్భిణీలకు పంపిణీ చేయడం, క్యాన్సర్ స్క్రీనింగ్, జీవన శైలి లో మార్పులు పై అవగాహనా సదస్సు, వ్యాధి నిరోధక టీకాలు, ప్రధాన మంత్రి ఆరోగ్య భీమా కార్డుల నమోదు, సికెల్ సెల్ పరీక్షలు, మందుల పంపిణీ నిర్వహించడం జరిగింది.అనంతరం స్వస్థ నారీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో ద్వితీయ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ, సి. హెచ్. ఓ. అరుణ, డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు బహుద్దీన్,అంగన్వాడీ పర్యవేక్షకులు, ఎమ్. ఎల్. హెచ్. పీ లు,ఏ. ఎన్. ఎమ్ లు,అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



## శాసనసభాపతిని మర్యాదపూర్వకంగా కలిసిన శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల



అమరావతి శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి సెప్టెంబర్ 18 :

శృంగవరపుకోట శాసనసభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుని మర్యాదపూర్వకంగా వివిధ శాఖల మంత్రులతో కలిసి ఆయన కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారని శృంగవరపుకోట పార్టీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in